అంబరాన్నంటిన దసరా సంబరాలు


బోయినపల్లిలో రాములవారి శావ ఊరేగింపు


ముస్తాబాద్: మద్దికుంటలో శ్రీవేణుగోపాలస్వామి శోభాయాత్ర


ఎల్లారెడ్డిపేటలో వేణుగోపాలస్వామి రథోత్సవం


రుద్రంగి: దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

దసరా వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో శమీ పూజ అనంతరం, అమ్మవారి విగ్రహాలతో పాటు ప్రధాన ఆలయాలకు చెందిన ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా వెళ్లి జమ్మి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మిచెట్టు చుట్టూ దేవదేవునితో పాటు ప్రదక్షిణం చేసి, తిరిగి ఆలయాలను చేరుకున్నారు. దారిపొడువునా భక్త జనసందోహంతో, భగవంతుని కీర్తిస్తూ, నినాదాలతో మార్మోగాయి. తంగళ్లపల్లి నరసింహస్వామి గుట్టపై ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రావణ దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. అంతకుముందు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కోనరావుపేట మండలం సుద్దాలలో శ్రీచెన్నకేశవస్వామి, ముస్తాబాద్‌లో శ్రీశివకేశవుల శోభాయాత్రలు, ఎల్లారెడ్డిపేటలో వేణుగోపాలస్వామి ఆలయం నుంచి పెరుమాండ్లను అశ్వవాహనంపై, నారాయణపూర్‌లో రాములవారి ఉత్సవ విగ్రహాలను రథంపై, బోయినపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను శావపై ఊరేగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని ప్రజలు ఆలయాల వద్ద తమ వాహనాలకు పూజలు చేయించారు.

– తంగళ్లపల్లి/సిరిసిల్లఅర్బన్/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/బోయినపల్లి/కోనరావుపేట/చందుర్తి/వేములవాడఅర్బన్




తంగళ్లపల్లిలో రావణ దహనంకు హాజరైన జనసందోహం


కోనరావుపేటసుద్దాలలో..


రుద్రంగి: శమీపూజలో పాల్గొన్న నాయకులు


తంగళ్లపల్లి: శమీపూజలో జెడ్పీటీసీ మంజుల


ముస్తాబాద్: మోహినికుంటలో..


చందుర్తి: దసరా వేడుకలు


ముస్తాబాద్: చిప్పలపల్లిలో జమ్మికొట్టే కార్యక్రమం


ఎల్లారెడ్డిపేటలో మ్యూజిక్ సందడి


వేములవాడఅర్బన్: నాంపల్లిలో..

క్లుప్తంగా

ఠాణాలో ఆయుధ పూజ


ఆయుధ పూజ చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగను పురస్కరించుకొని సీఐ శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆయుధ పూజ చేశారు. ఠాణాలోని ఆయుధాలను ఒకచోట పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఏడాదంతా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దుర్గాదేవికి కోరుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం


చెక్ అందజేస్తున్న దేవానంద్

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్‌లో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయ నిర్మాణానికి నాగెల్లి దేవానంద్ రూ.5 లక్షలు విరాళంగా అందించారు. ఆలయ కమిటీకి మంగళవారం చెక్కును అందజేశారు. ముంబాయిలో స్థిరపడ్డ కొండాపూర్ వాసి దేవానంద్ గ్రామాభివృద్ధికి తోడ్పాటును ఎంతగానో అందిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

శివాజీ విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కవిత

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని లింగంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ సామ కవిత సోమవారం ఆవిష్కరించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమల, విగ్రహదాతలు, గ్రామస్తులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

కనులపండువగా శోభాయాత్రలు


ఎల్లారెడ్డిపేటలో దుర్గాదేవి శోభాయాత్ర


వేములవాడఅర్బన్: రుద్రవరంలో దుర్గమాత ఊరేగింపు


కోనరావుపేట: నిమజ్జనానికి తరలుతున్న దుర్గామాత

ఎల్లారెడ్డిపేట/వేములవాడఅర్బన్/కోనరావుపేట: తొమ్మిది రోజులు ఘనంగా పూజలందుకున్న దుర్గామాతను మంగళవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతుల కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీజే, రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో ఏర్పాటు చేసిన వాహనాల్లో శోభాయాత్ర భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రసమయి

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లె గ్రామం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సర్కారు చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. పార్టీకి ప్రజల అండదండాలు ఎళ్లప్పుడూ ఉంటాయని ఇది ప్రజల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, మండల బీఆర్‌ఎస్ నాయకులు, జంగంరెడ్డిపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటేయండి


మామిడిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి అధికార పార్టీకి ఓటేయాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గాదేవి మండపాల్లో వేలం

- చీరలు రూ.లక్ష. • లడ్డూకు రూ.36 వేలు పలికిన వైనం


చీరలు దక్కించుకున్న ఎగుర్ల కరుణాకర్


గోపాల్‌రావుపల్లెలో లడ్డూ దక్కించుకున్న రాంరెడ్డి

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలంలో నవరాత్రులు ముగియడంతో మంగళవారం దుర్గాదేవి అమ్మవారి చీరలు, లడ్డూ వేలం పాట వేయగా భారీ ధర పలికాయి. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీపరమేశ్వరి దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చీరలు వేలంపాట వేయగా తొమ్మిది చీరలు, ఒక కలుషం రూ.1,06,400 ధర పలికాయి. కుర్మ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్ వాటిని దక్కించుకున్నారు. కాగా గోపాల్‌రావుపల్లెలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలోని లడ్డూని రూ.36 వేలకు మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఎనిరెడ్డి రాంరెడ్డి కైవసం చేసుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


క్రీడాకారులకు షీల్డులు బహూకరిస్తున్న సర్పంచ్

ఎల్లారెడ్డిపేట: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలతో క్రీడాకారుల్లో మానసికోల్లాసంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని సర్పంచ్ కొత్తపల్లి వాణి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలను మంగళవారం నిర్వహించారు. పోటీలలోని విజేత జట్లకు రూ.5 వేలు నగదుతోపాటు షీల్డులను ప్రదానం చేశారు. వాలీబాల్ విజేత సింగారం, కబడ్డీ విజేతలుగా బండలింగంపల్లి జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్తపల్లి పద్మ, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్ నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ తడుకల దేవరాజు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గౌడ ఉద్యోగులకు సన్మానం


మామిడిపల్లిలో ఉద్యోగులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కోనరావుపేట: మండలం మామిడిపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌడ కమ్యూనిటీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, వేములవాడ ఏఎంసీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు, గౌడ సంఘం అధ్యక్షుడు జవ్వాజి రాములు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాత దర్శనం



సిరిసిల్లఅర్బన్: మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో శ్రీ భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాత శోభాయాత్రను నిర్వహించారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

బురుజులపై ఎగిరిన జెండా


నిమ్మపల్లిలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి, ధర్మారం గ్రామాల్లో ఉన్న పురాతన కాలంనాటి బురుజులపై విజయదశమి సందర్భంగా కాషాయరంగు జెండాను ఎగురవేశారు. బురుజులపై జెండా ఎగురవేయడం ఆనవాయితీగా వస్తుంది. ధర్మారంలో సర్పంచ్ గున్నాల అరుణ, నిమ్మపల్లిలోఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్ కదిరె శ్రీనివాస్, ఎంపీటీసీ గోగు భారత, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బుగ్గరాజేశ్వర్‌తండా గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు దసరా పండుగను పురస్కరించుకొని సోమవారం సర్పంచ్ అజ్మీర రజిత దుస్తులను అందించారు. ప్రతీరోజు పరిశుభ్రత కోసం శ్రమించే కార్మికులకు తన సొంత ఖర్చులతో దుస్తులను సమకూర్చారు.

అనారోగ్యంతో పారిశుధ్య కార్మికురాలి మృతి

ఎల్లారెడ్డిపేట: స్థానిక పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు జంగం లక్ష్మీనర్సవ్వ(55) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందింది. ఇరువై ఏళ్లుగా పని చేస్తుంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తెలిపారు. సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి దగ్గరుండి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు.

రెడ్డి యూత్ కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో రెడ్డి యూత్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోగూరి గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వూడెం అరుణ్‌కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వంగల కరుణాకర్‌రెడ్డి, నిమ్మ అనిల్‌రెడ్డి, కోల రమణారెడ్డి, మోతె వినోద్ రెడ్డి, గోగూరి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు.